గ్రామదేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే

పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, ఆగస్టు 12 : మండలంలోని అమీన్‌పూర్‌లో గ్రామ దేవత కర్రెమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టాపన ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యశోద, నాయకులు లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమాలకు తావులేకుండా చూసుకోవాలి

నవాబ్‌పేట, ఆగస్టు 12: ఉపాధిహామీ పనుల్లో ఎక్కడ కూడా అవినీతి, అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జయరాంనాయక్ ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. గురుకుంటలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీవో జ్యోతి, సిబ్బంది ఉన్నారు.

అండర్‌పాస్ వద్ద పైవంతెన నిర్మించండి

బాలానగర్, ఆగస్టు 12: రంగారెడ్డిగూడ రైల్వేస్టేషన్ సమీపంలో అండర్‌పాస్‌కు బదులుగా పైవంతెన నిర్మించాలని రంగారెడ్డిగూడ పరిసర గ్రామాల ప్రజలు సోమవారం ఎంపీ డీకేఅరుణను కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌నుంచి మహబూబ్‌నగర్ వెళ్తున్న ఆమెను రంగారెడ్డిగూడలో కలిశారు.

వలంటీర్‌ను నియమించాలి

దామరగిద్ద, ఆగస్టు 12: మండంలోని మల్‌రెడ్డిపల్లి పాఠశాలకు విద్యా వలంటీర్‌ను నియమించాలని గ్రామ యువకులు ఎస్ఎమ్‌సీ చైర్మన్ శివకుమార్ మిత్రబృందం డీఈవో అబ్దుల్‌ఘనికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాలరాజు, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు జడ్చర్ల బంద్

జడ్చర్ల, ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ హిందువులకు మద్దతుగా మంగళవారం జడ్చర్ల బంద్‌కు హిందూ సంఘాల ఐక్యవేదిక నిర్ణయం తీసుకున్నారు. సోమవారం సమావేశం నిర్వహించిన బంద్‌కు నిర్ణయం తీసుకున్నారు.

నేడు దేవరకద్ర బంద్

దేవరకద్ర, ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న నరమేదాన్ని నిరసిస్తూ మంగళవారం దేవరకద్ర బంద్‌కు హిందూ సంఘాల ఐక్యవేదిక సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం దేవరకద్ర పట్టణ బంద్‌కు వ్యాపారులు పార్టీలకతీతంగా పాల్గొనాలని వారు కోరారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

నారాయణపేట రూరల్, ఆగస్టు 12: మండలంలోని జాజాపూర్ 3వ అంగన్‌వాడీ కేంద్రాన్నీ పేట శిక్షణ కలెక్టర్ గరిమనరుల సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో గోడలకు వేస్తున్న బొమ్మలను పరిశీలించారు. అలాగే పలు సూచనలు చేశారు.

విక్రమ్ సారాభాయికి నివాళి

నారాయణపేటరూరల్, ఆగస్టు 12: మండలంలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం అంతరిక్ష పరిశోధన పితామహుడు విక్రమ్ సారాభాయి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జీహెచ్ఎం భారతి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భానుప్రకాశ్ పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు విరాళం

దామరగిద్ద, ఆగస్టు 12: కేరళవరద బాధితులకు అండగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యమంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా దుకాణాదారులు, గ్రామస్తులతో చందాలు వసూలు చేశారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT AT: MAHABOOBNAGAR.
ARB CLAIM PETN . NO: 170 OF 2024
BETWEEN:
M/s. CHAVADI CHIT FUND PVT. LTD., NARAYANPET, Registered Office situated at: Shop No. 1-6-63/2/A, Beside SBI Bank, Hyderabad Road, Narayanpet Town & District, Telangana State-509 210, Rep. by its Manager Sri E.Venkatesh. NPT-05502-28 ...DISPUTANT
VERSUS
1. Kanna Ramesh Kumar, S/o. Kanna Devanna, Aged 45 years, R/o. H.No. 2-4-56/57, Brahmanwadi, Narayanpet Town & District-509 210, Occ: Business, M/s. Diagnostic Centre.
2. Bogaraju Balaraju, S/o. Bogaraju Balamasi, Aged 53 years, R/o. H.No. 6-29, Devi Nagar, Utkoor, Narayanpet District-509 311, Occ: Office Sub Ordinate, 0/o. Veterinary Dispensary, Utkoor, Narayanpet District-509 311.
3. Gavinolla Madhusudhan Reddy, S/o. Nagi Reddy, Aged 40 years, R/o. H.No. 6-9, Shivalayam Street, Jajapur Villege, Narayanpet Mandal & District-509 210, Occ: Employee, 0/o. M/s. Kidz Hospital, Hyderabad Road, Narayanpet Town & District-509 210.
4. Kanna Sravanthi, W/o. Kanna Ramesh Kumar, Aged 37 years, H.No. 2-4-56/57, Brahmanwadi, Narayanpet Town & District-509 210. ...OPPONENTS
Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 1,39,741-00 the same is posted to Date: **31-08-2024** for your appearance before the office of **DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/- VADYALA SRINIVAS REDDY,
Advocate (2241/2000)
9-6-64/1, Alivelu Nilayam, Road No. 3, D.B.Nagar, Opp: Santoshnagar, Hyderabad-59, 98488 72146.
COUNSEL FOR THE DISPUTANT

కేంద్రం బడ్జెట్‌ను సవరించాలి

మహ్మదాబాద్‌లో నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

మహ్మదాబాద్, ఆగస్టు 12: కేంద్రం బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో కేంద్రబడ్జెట్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేటర్లకు నచ్చేవిధంగా పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ ప్రజలు, కార్మికులు, రైతులకు అనుకూలంగా లేనందున సవరించి రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ప్రజానీకానికి లాభం చేకూరే విధంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్న అన్నిరకాల రుణాలను ఏకకాలంలో రద్దు చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములు, శేఖర్, వెంకటయ్య, రైతు సంఘం నాయకుడు రాజు, కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అమలు చేశాకే ఎన్నికలు

బీసీ మేధావుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్

నిరసన తెలుపుతున్న బీసీ మేధావుల సంఘం నాయకులు

నవాబ్‌పేట, ఆగస్టు12: జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ మేధావుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగానే మండల కేంద్రంలోని నడికూడళ్లగుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్, సాహుమహరాజ్, జ్యోతిరావ్‌పూలే విగ్రహాలకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాటవేత ధోరణి అవలంభిస్తున్నాయని విమర్శించారు. రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మాడెమోని నర్సిములు, మాజీ జెడ్పీటీసీ ఇందిరాదేవి, బీసీ మేధావుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రాములు, నాయకులు ప్రతాప్, చెన్నయ్య లక్ష్మయ్య, అంజయ్య, తాహెర్, మల్లేశ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ బంద్ విజయవంతం

రాస్తారోకో చేస్తున్న హిందూ ఐక్యవేదిక సభ్యులు

మక్తల్, ఆగస్టు 12 : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసకాండకు వ్యతిరేకంగా హిందూ ఐక్యవేదిక ఇచ్చిన స్వచ్ఛంద మక్తల్ పట్టణంలో బంద్ సోమవారం విజయవంతమైంది. పట్టణంలో స్థానిక నల్లజానమ్మ ఆలయం నుంచి పురవీధులగుండా హిందూ ఐక్యవేదిక సభ్యులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, జాతీయ జెండాలు చేత బూని భారీఎత్తున నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం జాతీయ రహదారి 167 పై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, చీరాల రామరావు, మంజునాథ్, నీలవర్ధన్‌రెడ్డి, కర్నెస్వామి, రాజశేఖర్‌రెడ్డి, పూల శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

అంబులెన్స్‌లో కవలల జననం

కవలలకు జన్మనిచ్చిన అంకిత

మరికల్, ఆగస్టు 12: నారాయణపేట నుంచి మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు అంబులెన్స్‌లో వెళ్తున్న గర్భిణి మండలకేంద్రం వద్ద ఇద్దరు కవలలకు జన్మనిచ్చిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకున్నది. మక్తల్‌కు చెందిన గర్భిణి అంకిత పురిటినొప్పులతో బాధపడుతుండగా మక్తల్ దవాఖానకు తరలించగా.. పరిస్థితి విషమంగా ఉండడంతో నారాయణపేట జిల్లా కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ కూడా ప్రసవం కష్టంగా ఉందని మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు తీసుకెళ్లాలని డాక్టర్లు సూచించారు. దీంతో ఆదివారం రాత్రి 108లో మహబూబ్‌నగర్‌కు తీసుకెళ్తుండగా మరికల్ వద్ద అంబులెన్స్‌లో ఆడ, మగ ఇద్దరు కవలలకు జన్మనిచ్చింది. మహబూబ్‌నగర్ దవాఖానలో వైద్యపరీక్షలు నిర్వహించి తల్లీపిల్లలు క్షేమంగా ఉన్నారని పైలెట్ ఖాదర్, కృష్ణమ్మ తెలిపారు.

CAUTION NOTICE
To: The General Public
This is to inform general public that any transaction or dealing concerning the land extending to 00-10 guntas in Sy. No. 550/EE/1. situated at Rajapur village and mandal, is strictly prohibited during the pendency of the civil suit vide O.S. No. 191 of 2024 on the file of the Addl. Junior Civil Judge, Jadcherla filed by my client T. Venkataiah S/o Balaiah, R/o Mudireddipally village against one T. Krishnaiah and T. Praveen Kumar for declaration of title and recovery of possession of said property by removing the structures in it and the said case is posted to 12-09-2024 for their appearance. Therefore, any unauthorized transactions entered into concerning the aforementioned property will be done at the sole risk of the individual(s) involved and may result in legal action.
This notice is issued in the interest of public awareness and safety.
Date: 13-08-2024
B. YADI REDDY, Advocate,
Jadcherla Cell: 9440424678

కరాటేలో బంగారు పతకం

సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

నారాయణపేట, ఆగస్టు 12: గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈనెల 11(ఆదివారం) నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్‌మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీల్లో నారాయణపేటకు చెందిన సన్‌షైన్ స్కూల్ విద్యార్థి శివశంకర్‌కు బంగారు పతకం వచ్చినట్లు కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి తెలిపారు. సోమవారం కరస్పాండెంట్ విద్యార్థినికి సన్మానించి గోల్డ్ మెడల్ అందజేశాడు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాధన, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం బోల్తా: వ్యక్తి మృతి

బాలానగర్, ఆగస్టు 12: జాతీయ రహదారిపై రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం ఓ ద్విచక్ర వాహనం బోల్తాపడి వ్యక్తి మృతిచెందాడు. రాజాపూర్ ఎస్సై రవి కథనం ప్రకారం..జడ్చర్ల మండలం గొల్లపల్లికి చెందిన ఎడ్లమాసయ్య(51) ఆదివారం మధ్యాహ్నం పనిమీద తన అత్తగారి ఊరైన రాయపల్లికి వెళ్లాడు. పని ముగించుకుని సాయంత్రం 6గంటల ప్రాంతంలో స్వగ్రామానికి వెళ్తుండగా పోలెపల్లి పారిశ్రామికవాడ సమీపంలో ద్విచక్ర వాహనం బోల్తాపడింది. ప్రమాదంలో తీవ్ర రక్తగాయాలయ్యాయి. ఆయనను 108 వాహనంలో మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సోమవారం మృతుని భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రంగస్థల నటుడికి సర్వాయి పాపన్న అవార్డు

అవార్డు అందుకుంటున్న బాలకృష్ణగౌడ్

ధన్వాడ, ఆగస్టు 12: మండల కేంద్రానికి చెందిన రంగస్థల నటుడు బాలకృష్ణగౌడ్‌కు సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డికొమురయ్య ఆడిటోరియంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో భాగంగా సర్వాయి పాపన్న ఏకపాత్రాభినయం చేసినందుకు ఈ అవార్డు వచ్చిందని అవార్డుగ్రహీత తెలిపారు. అవార్డును జైహింద్ సినిమాహీరో అభిగౌడ్ చేతులమీదగా అందుకున్నట్లు తెలిపారు. అవార్డు రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో, స్పాట్ రిజి|| 7780483434.
NT-332573
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

వివిధ సమస్యలపై 125 వినతులు స్వీకరించిన కలెక్టర్ విజయేందిర బోయి

పాలమూరు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కలెక్టర్ విజయేందిర బోయి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 125 వినతులు, ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్నారు..

- మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 12

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

వక్ఫ్‌భూములకు హద్దులు చూపాలి

వక్ఫ్ ఏ రహమానియా భూములతోపాటు కలందర్‌షా కబ్రస్తాన్ భూములను అధికారికంగా సర్వే చేయించాలి. వాటి హద్దులు చూపడంతోపాటు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి. చాలాచోట్ల వక్ఫ్ భూ ములు ఆక్రమణలకు గురవుతున్నాయి కాపాడాలి.

- మిల్లి మహాజ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు

పొట్టి శ్రీరాములు పేరు తొలగించొద్దు

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించకూడదు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతోపాటు తెలుగు మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మబలిదానం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు. ఆయన పేరు తొలగించడం భావ్యం కాదు.

- తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు

నా భర్త చనిపోవడంతో రుణమాఫీ కాలే

నా భర్త బ్యాతరమోని కృష్ణయ్య రెండేళ్ల కిందట చనిపోయారు. ఆయన పేరున ఉన్న రూ.77వేలు రుణమాఫీ కాలేదు. ఈ విషయంపై బ్యాంకు అధికారులను అడిగితే రైతువేదిక వద్ద అడుగు అంటున్నారు. కూతురు, కొడుకు ఉన్నారు. వారి ఉన్నతికి ఓ ప్రైవేటు దుకాణంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా.. దస్త్రాలన్నీ సక్రమంగానే ఉన్నా.. విచారణ పేరుతో సాగదీస్తున్నారు. మాకు న్యాయం చేయాలి.

- చెన్నమ్మ, చిన్నయ్యపల్లి, మహమ్మదాబాద్

ఆయాలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలి

మహబూబ్‌నగర్ శిశుగృహలో 14ఏండ్లుగా నెలకు రూ.7,944లు వేతనంతో విధులు నిర్వర్తిస్తున్న మాకు నెలకు రూ.18వేతనాలు చెల్లించాలి. రోజుకు 12గంటల చొప్పున రెండు షిఫ్టులుగా పనిచేస్తున్నాం. మూడు షిఫ్టుల విధానం అమలుపర్చడంతోపాటు హెల్త్ కార్డులు అందించాలి. సిబ్బంది సరిపోక ఉన్నవారిపై పని భారం పడుతుంది. కొత్తవారిని విధుల్లోకి తీసుకుని సమన్యాయం చేయాలి.

- శిశుగృహ ఆయాలు, మహబూబ్‌నగర్

మత్తు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- **కలెక్టర్ విజయేందిర బోయి**

ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 12: విద్యార్థులు, యువత మత్తు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ విజయేందిరబోయి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన నషావిముక్త్ భారత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మత్తును తరిమికొట్టడానికి కేంద్ర ప్రభుత్వం నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తుందన్నారు. దేశాన్ని మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. మాదకద్రవ్యాలను నియంత్రిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాల్లో నషాముక్త్ భారత్ అభియాన్ రాష్ట్ర సమన్వయకర్త డిం పల్, ఐసీడీఎస్‌పీడీ జరీనాబేగం, డీఐఈవో ఉమామహేశ్వర్, డీఈవో రవీందర్, డీఎస్పీ వెంకట్రామిరెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారులు, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య నిర్మూలనకు పాటుపడాలి

మక్తల్, ఆగస్టు 12 : భారతదేశాన్ని మాదకద్రవ్య నిర్మూలన దేశంగా నిలవాలని నశముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞను పాఠశాల విద్యార్థుల చేత సోమవారం మక్తల్‌లో అన్నిపాఠశాలల్లో చేయించారు. ఈ సందర్భంగా స్త్రీశిశు సంక్షేమశాఖ మహిళా సాధికారిత అధికారిని రేణుక మాట్లాడుతూ మాదకద్రవ్యాలను నిర్మూలించడం కోసం యువత విద్యార్థులు ముందుకు రావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం అనిల్‌గౌడ్, హెచ్ఎం రాములు, విద్యార్థులు తదితరులు ఉన్నారు

కృష్ణలో..

కృష్ణ, ఆగస్టు 12 : మండలంలోని హిందూపూర్ గ్రామంలో సోమవారం ఎంపీయూపీఎస్ పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో హెచ్ఎం అజయ్, ఉపాధ్యాయులు జ్యోతి, ఉమామహేశ్వర్, ప్రశాంతి, విద్యార్థులు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- **ఎస్పీ జానకి**

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఆగస్టు 12: పోలీస్‌స్టేషన్లకు న్యాయం కోసం వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆమె చాంబర్ లో ప్రజా ఫిర్యాదుల ఫిర్యాదులను స్వీకరించారు. వెంటనే తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్సై, సీఐలకు ఫోన్‌ల్లో మాట్లాడి సమస్య స్థితి, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సమస్యలు చట్టప్రకారం పరిష్కరించి, ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తుందని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల సందర్భంగా సోమవారం 10దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరిగినా, గంజాయి విక్రయం, రవాణా చేస్తున్నా వెంటనే పోలీసులకు డయల్ 100కి లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూం నెంబర్ 8712659360కి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

పాలమూరులో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

మహబూబ్‌నగర్ నిర్వహించిన తిరంగా ర్యాలీలో ఎంపీ డీకేఅరుణ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆగస్టు 12: బీజేపీ కేంద్ర కార్యవర్గం పిలుపు మేరకు సోమవారం జిల్లాకేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ డీకే.అరుణ హాజరై మాట్లాడారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరవేసి జాతి సమైక్యతను చాటాలని కోరారు. అనంతరం ఎర్ర సత్యం కూడళిలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మరికల్‌లో..

మరికల్, ఆగస్టు 12: దేశ సమగ్రత కోసం ప్రతిఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని బీజేవైఎం జాతీయ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ మే తిరంగా జెండా ర్యాలీని నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని పీస్ ఏంజిల్స్ విద్యార్థులు కూడా ర్యాలీ నిర్వహించారు. బీజేవైఎం మండలాధ్యక్షుడు నరేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నర్సన్‌గౌడ్, తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యంకు ఘన నివాళి

జడ్చర్లలో ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

జడ్చర్ల, ఆగస్టు 12 : మాజీఎమ్మెల్యే ఎర్రసత్యం 29వ వర్ధంతి సందర్భంగా సోమవారం జడ్చర్లలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని ఎర్రసత్యం మెమోరియల్, కావేరమ్మపేట వెళ్లేదారిలో, ఎర్రసత్యంబస్టాప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రేణుక, బూర్ల వెంకటయ్య, మాచారం శ్రీనివాసాచారి, కరాటేశ్రీను, మురళి ఉన్నారు.

హన్వాడలో..

హన్వాడ, ఆగస్టు 12 : ఎర్రతస్యం వర్ధంతిని మండల కేంద్రంలోని పంచాయతీ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీలక్ష్మయ్య, టీడీపీ మండలాధ్యక్షుడు ఎండీఖాసీం, మాజీ సర్పంచులు చెన్నయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, ఆగస్టు 12: పట్టణ కేంద్రంలోని చౌరస్తా కూడళిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, వెంకట్‌రాజు పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, ఆగస్టు 12: మండలకేంద్రంలోని బస్‌స్టాండ్ వద్ద ముదిరాజ్ సంఘం నాయకులు ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో నర్సింహులు నాయుడు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, ఆగస్టు12: ఎర్రసత్యం వర్ధంతిని ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎర్రసత్యం చౌరస్తాలో వివిధ పార్టీల నాయకులు పెద్దఎత్తున హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మాడెమోని నర్సిములు ఇందిరాదేవి పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, ఆగస